RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి111 పేజీలు 04 ఆదివారం05అక్టోబర్2025

## తక్కువ దశల్లోనే బీహార్ ఎన్నికలు



మన సాక్షి గొంతుక డెస్క్ బీహార్ అసెంబ్లీ ఎన్నికలను వీలైనంత సాధ్యమైనంత తక్కువ దశల్లో ముగించాలని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు శనివారం ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశాయి.రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించేందుకు రెండు రోజుల పర్యటన కోసం ఇసి ప్రతినిధి బృందం శుక్రవారం రాత్రి పాట్నా చేరుకుంది. మొదటి రోజైన శనివారం గుర్తింపు పొందిన 12రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసింది

## స్థానికంపై కాల్‌సెంటర్ ఏర్పాటు




మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు వచ్చే సందేహాల నివృత్తి కోసం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎన్నికలకు సంబంధించిన సమాచారం, అనుమానాల నివృత్తి కోసం 9240021456కు ఫోన్ చేయాలని శనివారం ఒక ప్రకటనలో సూచించింది

# డ్వాక్రా మహిళలకు కొత్త బాధ్యతలు

మన సాక్షి గొంతుక డెస్క్ సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యతలను కూడా డ్వాక్రా సంఘాలకు అప్పజెప్పే ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రారంభించిన పూర్వోదయ స్కీమ్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.క్లస్టర్ ఆధారంగా సామూహిక షెడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి.. సామూహిక షెడ్ల నిర్వహణ, పశు పోషణ బాధ్యతలను డ్వాక్రా సంఘాల మహిళలకు అప్పచెప్పే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్లు, పాల ఉత్పత్తి యూనిట్లు, చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.







## ఫాస్టాగ్ లేకపోతే డబుల్‌చార్జ్

మన సాక్షి గొంతుక డెస్క్ ఫాస్టాగ్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం కొత్త మార్పులు తీసుకొచ్చింది. ఇంతకాలం వ్యాలిడ్ ఫాస్టాగ్ లేని వాహనదారులు రెట్టింపు టోల్ చార్జీ చెల్లించాల్సి వచ్చేది.నిబంధనలు నవంబరు 15 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ రూల్స్ ప్రకారం, జాతీయ రహదారుల్లో సరైన ఫాస్టాగ్ ద్వారా రూ.100 టోల్ చెల్లించాల్సి వస్తే.. యూపీఐ ద్వారా రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. అదే నగదు రూపంలో అయితే రూ.200 కట్టాలి.



## మావోయిస్టులు లొంగిపోవాల్సిందే

మన సాక్షి గొంతుక డెస్క్ మావోయిస్టులతో ఇక చర్చల ప్రసక్తే లేదన్న అమిత్ షా.. లొంగిపోవాల్సిందేనన్నారు.



## యూట్యూబ్ తో 665 కోట్లు సంపాదన

మన సాక్షి గొంతుక డెస్క్ ఎక్కువ సంపాదించిన వ్యక్తిగా తన్మయ్ భట్ నిలిచాడు. ఇతడి ఆస్తులు ఏకంగా 665 కోట్ల వరకు ఉన్నాయి. ఇదంతా కూడా అతడు యూట్యూబ్ ద్వారా సంపాదించాడు. మిస్టర్ జార్ అనే సంస్థ రూపొందించిన నివేదిక ప్రకారం.. మనదేశంలో అత్యంత రిచెస్ట్ యూట్యూబర్ గా తన్మయ్ నిలిచాడు. ఇతడిని 50 లక్షల మంది అనుసరిస్తున్నారు. ఇతడి వీడియోలు లక్షలలో వ్యూస్ సంపాదించుకుంటాయి. ఫన్నీ అంశాల మీద ఇతడు వీడియోలు రూపొందిస్తుంటాడు. అందులో కంటెంట్ కూడా డిఫరెంట్ గా ఉంటుంది. అందువల్లే ఇతడికి ఈ స్థాయిలో ఫాలోయింగ్ ఉంటుంది. ఈ జాబితాలో రెండవ స్థానంలో టెక్నికల్ గురూజీ ఉన్నాడు.



## అన్యాయం జరిగితే ఊరుకోను

మన సాక్షి గొంతుక డెస్క్ రీజనల్ రింగ్ రోడ్డును గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇప్పటికే 90శాతం భూసేకరణ జరిగిందని, మరో రెండు నెలల్లో ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభించి డిసెంబర్ లోపు పూర్తి చేస్తామన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భూములిచ్చిన ప్రతీ రైతుకు న్యాయం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. నల్లగొండ ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోను అని భరోసా ఇచ్చారు.

## ఆర్టీసీకి రూ.110 కోట్ల ఆదాయం




మన సాక్షి గొంతుక డెస్క్ బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ భళే లాభం వచ్చింది. ఈ పండుగల సందర్భంగా నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.110 కోట్ల మేర ఆదాయం వచ్చిందని యాజమాన్యం వెల్లడించింది.



### హ్యూమన్ రైట్స్ మీడియా సెక్రెటరీ గా

# విజయ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 4 హైదరాబాద్ శని వారం రోజు హ్యూమన్ రైట్స్ మీడియా సెక్రెటరీగా బాధ్యతలు తీసుకున్న బంగురు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కష్టాన్ని నా కష్టంగా భావించి వాళ్ల సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని అలాగే మన హక్కుల కోసం పోరాటం సాగిస్తామని ఏ సమస్య అయినా మనం పరిష్కరించే దిశగా వెళ్దామని విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా

# ముందుకు సాగుదాం

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 4 హైదరాబాద్ చట్టసభల్లో ఇక 50 శాతం రిజర్వేషన్లే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు అయన సూర్యాపేటలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చినందుకు హర్ష వ్యక్తం చేస్తున్నామని, కానీ బీసీలకు అట్టి రిజర్వేషన్ రాకుండా బిజెపి మోకాలడ్డుతోందని, తెలంగాణలో స్థానిక సంస్థల్లో బిజెపిని బొంధ పెట్టేందుకు బీసీలంతా ఐక్యం కావాలని, ఆయన కోరారు. బీసీల హక్కులు సాధించుకునేందుకు తమ సంఘం నిరంతరం పోరాడుతుందని ఏ పార్టీ అధికారంలో ఎవరుఉన్నా, బీసీల క్షేమం కొరకు అలాగే సంక్షేమం కొరకు ప్రభుత్వాలను ఒప్పించి బీసీలకు మేలు కలిగేలా తమ సంఘం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందని, ఒకపక్క స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లులు షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుపడుతూ మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రెండు నాల్కల ధోరణి బిజెపి పార్టీ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి పాల్గొన్నారు.

# బీసీ విలేకరులను టార్గెట్ చేస్తే సహించేది లేదు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 4 హైదరాబాద్ పెన్ పవడ్ లోని ఒక పోలీసు ఆఫీసర్ అనవసరమైన విషయంలో జోక్యం చేసుకొని అభాసు పాలయ్యి, నేడు దళితు సంఘాలను రెచ్చగొట్టి తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చే స్థాయికి దిగజారటం బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. పాత్రికేయులు వివిధ అంశాల పట్ల తప్పకుండా తమకున్న సమాచారం మేరకు వార్తలు రాస్తే పై అధికారులు నిజా నిజాలు తెలుసుకొని సంబంధిత వ్యక్తులపై అధికారులపై చర్యలు తీసుకుంటారే తప్ప ఇది కుల సంఘాలకు మత సంఘాలకు పూయడం సరికాదని అనంతార లో గ్రామంలో ఏం జరిగిందో అఖిలపక్ష నాయకులతో జిల్లా ఎస్పీ గారు విచారణ జరిపించి ఎవరి తప్పో వారిపై చర్యలు తీసుకోవాలని, అంతేగాని గతంలో రాసిన వార్తలను ఆధారం చేయడం సరికాదని ఏదైనా ఆ విలేఖరి వల్ల ఇబ్బంది ఎదురైతే ప్రెస్ కౌన్సిల్కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎస్సీలు బీసీలు ఎస్టీలు మైనారిటీలు ఐక్యంగా ఉండాల్సిన ఈ తరుణంలో ఎలాంటి పత్రిక ప్రకటనలు. ఇప్పించుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ మత పూజా కార్యక్రమాల్లో డీజే వాడటం సరైన పద్ధతి కాదని పోలీసులు హెచ్చరించినారని అయితే ఎవరూ వాడకూడదు అని తెలిసినప్పటికీ అనంతర గ్రామంలో నాలుగు డీజేలు వాడుతుంటే కేవలం ఒక డీజే పట్లనే స్థానిక పోలీసు అధికారి స్పందించి వారిని మాల వేసుకున్న వ్యక్తి మీద చేయి చేసుకోవడం ఎంతవరకు సమంజసం అనేది దళిత నాయకులే గ్రహించాలని ఆయన అన్నారు. ఇది చాలా సున్నితమైన అంశమని అటు దళితులు ఇటు బీసీలు గ్రహించి సంయమనం పాటించాలని ఆయన సూచించారు.



### వృద్ధురాలుకు కౌన్సిలింగ్ చేసి మేమున్నాం అని

# భరోసా కల్పించిన సీఐ

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్ధురాలు ఈరోజు తన పిల్లలు పట్టించుకోవడం లేదు అని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణహించుకొని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలు ను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి గారికి కల్పించగా సీఐ గారు వృద్ధురాలుకు నీకు మేము ఉన్నాం నీ పిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉంచుకుంటాం, చనిపోవడం సమస్య కాదు అని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష గారిని, బ్లూ క్లోట్స్ సిబ్బంది నీ పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక గోదావరిఖని అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజు లు ఈరోజు ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారువీరికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారుసందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ రెడ్డి, నూకరాజు గార్లకు శుభాకాంక్షలు తెలిపి క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక, రానున్న పరిషత్ మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారువారితో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్ లతో పాటు కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి మరియు తదితర నాయకులున్నారు..



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన కాంట్రాక్ట్ కార్మికులు

మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో సుమారు 22 సార్లు గొంతు వినిపించి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కలిసి కాంట్రాక్ట్ కార్మికులకు అదనంగా ?500 బోనస్ మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, మొత్తం ?5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారు. వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తాం" అని తెలిపారు...



### 5 లక్షల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో

# హైమాస్ లైట్స్

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా. ప్రతి గల్లీలో వెలుతురు ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులురామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో టి యు ఎఫ్ ఐ డిసి నిధులతో 25, 38, 47వ డివిజన్లలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్ ను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా రాత్రి వేళల్లో రహదారులు వెలుగుతో నిండేలా నగరంలో అవసరమైన ప్రదేశాల్లో ఆధునిక లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇంధిరనగర్ చౌరస్తా, అడ్డగుంటపల్లె వంటి బిజీ ఏరియాలలో లైటింగ్ వసతులు ఏర్పడటం వలన ట్రాఫిక్ సౌకర్యవంతంగా మారడమే కాకుండా, ప్రజలకు సురక్షితమైన వాతావరణం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రామగుండం నగరంలో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్.మేకల పోశం యాదవ్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...




మన సాక్షి గొంతుక గోదావరిఖనిఫెర్టిలైజర్ సిటీ కార్పొరేషన్ ఏరియా. సద్దుల బతుకమ్మ ఉత్సవంలో ఒక్కో బతుకమ్మ కి ఒక కూపన్ ఇవ్వడం జరిగింది దానిని నింపి లక్కీ డ్రా బాక్స్ లో వేసి, దుర్గామాత నిమజ్జనం రోజున డ్రా తీయబడును. అందులో విజేతలుగా నిలిచిన వారు సందనేని గోపాలరావు టోకెన్ నెంబర్ 6383 మొదటి బహుమతిగా బంగారంతో చేసిన దుర్గా మాత అమ్మవారి చిత్రపటము,మరియు నల్ల సత్తమ్మ టోకెన్ నెంబర్ 6113 రెండవ బహుమతి మూడో బహుమతి మారపల్లి కార్తికేయ 5688 వెండితో తయారుచేసిన బతుకమ్మ ప్రతిమను సాయి జువెలరీస్ వారి సహకారంతో అందజేయడం జరిగింది దుర్గ మాత అమ్మవారి ఆవరణలో లక్కీ డ్రా తీయడం జరిగింది 04-10-2025 రోజునదుర్గా భవానిమాత అమ్మవారి మండపం (గడ్డ) నియర్ యు పి ఎస్ స్కూల్ లక్ష్మీపురం శ్రీ సాయి జువెలరీస్ మరియు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఒక కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ చుక్కల శ్రీనివాస్ ఆకుల తిరుపతి అన్నం కుమార్ బద్రి యువ గణపతి యూత్ సభ్యులు శంకర్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# మహిమగల దేవుడు కాలభైరవుడు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంఅక్టోబర్ 04 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)కోరుకున్న కోరికలు నెరవేరుతాయని గట్టి నమ్మకం. తెలంగాణలోనే రెండో కాలభైరవుడుగా వెలసిన ఆలయం. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగదామునిపల్లి గ్రామపంచాయతీ కి అనుసంధానంగా ఉన్న కోసన్నపల్లి గ్రామ చివారిలో ఒకవైపు కొండలు మరోవైపు చెరువు మధ్యలో కాలభైరవుని ఆలయం. చూసేందుకు కన్నుల పండుగ ఉందంటున్న డి ఎస్పీ రఘు చందన్ ఈ సందర్భంగా డి ఎస్పీ దంపతులు కాలభైరవుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానం చేశారు. పురాతనమైన కాలభైరవుని విగ్రహం ఈ మధ్య కాలం లో వెలచి రావడంతో తండోపా తండాలుగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అంతేకాకుండా తాము కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని మహిమ గల కాలభైరవుడు అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నుండి 25 కిలోమీటర్ల దూరం లో ఈ ఆలయం ఉంటుందని తెలియజేశారు. ఆలయం పూజారి సాయి కృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జెగిశెట్టి స్వామి మాట్లాడుతూ కాలభైరవుడు చాలా మహిమగల దేవుడని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కాలభైరవుని ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మండలం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పోలీస్ సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు



# స్మశానవాటికలు పట్టించుకోండి మహాప్రభో



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 04 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో సమీపంలో స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళ్లు లేక,నీటి పైపులు చెడిపోవడంతో ప్రజలు 5 నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి వైకుంఠ దామాలను ఏర్పాటు చేసి,అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో గొల్లపెల్లి పరిధిలో అన్ని సౌకర్యాలతో వైకుంఠధామములను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలిసిన బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ వద్ద ఉన్న ఆదిజాంభవుల వైకుంఠధామం విషయంలో అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఎందుకు సవతి తల్లి ప్రేమ చూపిస్తుందో అర్థం కానీ పరిస్థితి ఉందని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. గొల్లపెల్లి లో స్మశాన వాటిక ఉంది కాని, స్మశాన వాటికకు వెళ్లాలంటేనే ప్రజలు నీళ్లు లేక,పిడం పెట్టుకోవడానికి స్థలం లేక, స్మశాన వాటిక శుభ్రంగా లేని పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.



# నాగార్జున సాగర్ ప్రాజెక్టు కు కొనసాగుతున్న భారీ వరద

మన సాక్షి గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ డ్యామ్ కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధికారులు 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 2,58,707లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అంతే మొత్తంలో దిగువకు వెళ్తున్నది. స్పిల్ వే ద్వారా 2,03,502 లక్షల క్యూసెక్కులు వెళ్తుండగా, ఎడమ కాల్వకు 8280 క్యూసెక్కులు, విద్యుత్ కేంద్రానికి 34,185 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 587.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలకుగాను 305.7464 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు 2,63,370 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,58,707 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# దివ్యాంగులకు అండగా నిలిచిన బీసీ సంఘం..



మన సాక్షి గొంతుక నూగూరు వెంకటాపురం – మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు మాటూరి రమణ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా సతమతమవుతోంది. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు,వెంకటాపురం మండలం కార్యదర్శి బట్ట నాగేందర్ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 3000 రూపాయల నగదు తో పాటు,25 కేజీల బియ్యం బస్తా అందజేసి మానవత్వం చాటుకున్నారు. కాగా ఆపదలో ఆపన హస్త అందించిన దాతలకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,సోలం ఓంపతి,పోడం సురేష్,బంద రాము,గగ్గురి రమేష్,బట్ట నారాయణ,పొనగంటి కృష్ణారావు,దర్రాజు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్య నిధి పౌండేషన్ ను ఆవిష్కరించిన హాలియా ఎస్సీ కాలనీ విద్యావంతులు





మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంహాలియా లోని మూడో వార్డు ఎస్సీ కాలనీ లో అల్యూమిని మీట్ నిర్వహించి ,విద్య నిధి పౌండేషన్ ను ఆ కాలనీ విద్యావంతులు డా,, బద్దేపాక ప్రసాద్, కాలేజ్ లెక్చరర్ పోలే రాంబాబు, లైన్ మెన్ కటికర్ల సైదులు, గోపాల నరేష్ (సాఫ్టువేర్) జర్మనీ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్య నిధి పౌండేషన్ చదువుకునే పేద విద్యార్థులకు మాత్రమే సహాయపడుతుందని , వారి ఉన్నత చదువులకు ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి అందుకోవడమే కాకుండా, సమ్మర్ క్యాంపులు నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా ఉన్నత చదువుల కోసం వివిధ రాష్ట్రాలలోని యూనివర్సిటీలలో సీటు పొందే విధంగా విద్యార్థులను తయారు చేసి వారికి అయ్యే ఖర్చులలో భాగంగా కొంత వరకు ఈ విద్య నిధి పౌండేషన్ భరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పేద మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల పిల్లలు, విద్యకు దూరం అయ్యి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను చిన్న భిన్నం చేసుకుని, చిన్న వయసులోనే బంగారం లాంటి భవిష్యత్ ని నాశనం చేసుకుంటున్నారని, దానికి కారణం తల్లిదండ్రులు చదువులేని వారు కావడంతో వారి పిల్లలకు చదువుపై నాన్ని ఎవరు చెప్పకపోవడం తోనే, వారు చదువు మధ్యలోనే ఆపేసి చెడు వైపు వెళుతున్నారు అని, అలాంటి వారిని మా పౌండేషన్ తరుపున మోటివేషన్ చేసి, క్యాంపులు నిర్వహించి వారు చదువుకొని మంచి ఉద్యోగాల వైపు, ప్రపంచంతో పోటీ పడేటట్లు చేయడమే మా లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు పీ హెచ్ డీ డా,, బద్దేపాక ప్రసాద్, జూనియర్ లెక్చరర్. పోలే రాంబాబు, మరియు కాలనీ వాసులు కటికర్ల కొండలు, బొంగరాల యేసురాజు, మద్దుమడుగు మార్క్, బుర్రి మొగలయ్యా, బొంగరాల మొగలయ్య, పోతులపల్లె రవిశంకర్, చిన్న, నరసింహ, కాశయ్య, సంతోష్, గౌతమ్, చందు, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థులను జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలి



మన సాక్షి గొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట లోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం మీన్నలాపురం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సీనియర్ నాయకులు బండకింది బాల నారాయణ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ, సర్పంచ్ వార్డ్ మెంబర్లను బచ్చన్నపేట మండల ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు బచ్చన్నపేట మండలంలో సిపిఎం పార్టీ అనేక ప్రజా సమస్యల పైన ఇళ్ల స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం పింఛన్ల కోసం గ్రామాలలో వీధిలైట్ల కోసం డ్రైనేజీ సమస్యల పైన అంతర్గత రోడ్ల సమస్య పైనరైతాంగ సమస్యల పైన కూలీల సమస్యల పైన సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పైన అనేక ప్రజా పోరాటాలను ఉద్యమాలు నడిపినటువంటి చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం పని చేసిందని అలాంటి ప్రజా పోరాటాల ఉద్యమాలు చేసే సిపిఎం పార్టీని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నేబోయిన రాజు పర్వతం నరసింహులు ఇంజ ఎల్లయ్య బైరగోని బలరాములు మన్నే లక్ష్మి కల్పన పొన్నాల రాజవ్వ బోదాసు సుధాకర్ గజ్వేల్ రమేష్ బోడపట్ల బాలరాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కూటమి



మన సాక్షి గొంతుక. శంషాబాద్‌శంషాబాద్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పోటీ చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య వెల్లడించారు.శనివారం శంషాబాద్ పట్టణంలోని విస్తా హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పల్నాటి యాదయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పాలమకుల జంగయ్య మాట్లాడుతూ, “రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాస్వామ్య, లౌకిక




శక్తులతో కలసి కూటమిగా పోటీ చేసి మతతత్వ శక్తులను ఓడించాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది” అని అన్నారు.అలాగే గ్రామాలలో సిపిఐ కార్యకర్తలు ప్రజా సమస్యల మీద పోరాడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. మతతత్వ రాజకీయ పార్టీలను ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్య బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతాలు, కే.రామస్వామి, ఓరుగంటి యాదయ్య, బుద్ధుల జంగయ్య, టి.రామకృష్ణ, ఎం.డి.పైమేద తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీను, వడ్ల సత్యనారాయణ, ఎం.ఏ.రియాజ్, ఆర్.యాదగిరి, నీలమ్మ, మండల కార్యదర్శులు భారతరాజు, నరసింహ, కె.నరసింహ రెడ్డి, ఎస్.మల్లేష్, నర్రగిరి, ఎం.సత్తిరెడ్డి, పి.సుధీర్, కె.శ్రీనివాస్, ఎం.డి.సైకిల్, బి.నరసింహ, కె.రాజు, కావలి సురేష్, బాలయ్య, కాటంరాజు తదితరులు హాజరయ్యారు. జిల్లా సమితి సభ్యులు కే.చందు యాదవ్, దత్తు నాయక్, మక్బుల్, మంజుల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ను పంపిణీ చేస్తున్న మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం, మంచాల:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కి చెందిన అబేద్ బేగం వైఫ్ ఆఫ్ చాంద్ బాషాకు 60 వేల రూపాయలు, మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర దశరథ సన్నాఫ్ బుగ్గ కు 60 వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, శనివారం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరమని, అన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని, ఎల్ బినగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తిరుమల శ్రీవారి శేష వస్త్రంతో హరీష్ రావుని ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకు అధికారులు



మన సాక్షి గొంతుక.శంషాబాద్: ప్రజా సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపే దిశగా విద్యుత్ శాఖ అధికారులు ముందడుగు వేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులో నెలకొన్న తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం, విరిగిన కరెంట్ పోల్ సమస్య వంటి సమస్యలను స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా యువ నాయకుడు తోకల మురళీ కృష్ణ, స్థానికులు రమేష్, దస్తగిరితో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో విద్యుత్ అధికారులను కలిశారు. వార్డులో పాత విద్యుత్ వైర్లు కారణంగా తరచూ లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయి. దాంతో విద్యార్థులు చదువుకోవడంలో, వ్యాపారాలు నడపడంలో, ఇళ్లలో విద్యుత్ పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. సమస్యలను తొలగించేందుకు కొత్త వైరింగ్‌తో పాటు విరిగిన కరెంట్ పోల్ స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజల ఆవేదనను శ్రద్ధగా విని సానుకూలంగా స్పందించారు. "ప్రజల సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం. తక్కువ వోల్టేజ్ సమస్యతో పాటు విరిగిన పోల్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. త్వరలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నేరుగా వివరించారు. ప్రజల విన్నపానికి అధికారులు వెంటనే స్పందించడం వారిలో సంతృప్తిని కలుగజేశారు.



### మంకాల రవీందర్ రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

## మల్ రెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, అన్న మంకాల రవీందర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, రవీందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచి రెడ్డి వెంకట్ రెడ్డి, పట్నం బీరప్ప, ఆర్కే బలరాం, ఇక్క మహేందర్, ఆర్కా మహేందర్, ఆర్కసురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, కొట్టంల శ్రీశైలం, గట్టు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి....



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా %గ్లుజ%. ప్రభారీ పాదం శివరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని,ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా జడ్పిటీసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి కార్యకర్తలు వెనుకంజ వేయకుండా పనిచేయాలని అన్నారు. పార్టీ కి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. సంగని రవి కొడదెల రాజన్న బొట్ల ప్రసాద్ కేల్లేటి రమేష్, సామ మహిపాల్ . కట్కం లత. అవదుర్తి రమ. శక్తి కేంద్రం ఇంచార్జి లు,బూత్ కమిటీ అధ్యక్షులు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకులు

మన సాక్షి గొంతుక/మల్యాల,






నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్యాల కేంద్రానికి చెందిన వ్యక్తికి అత్యవసర పరిస్థితిలో రక్తకణాలు అవసరం కావడంతో మల్యాల రక్తదాతల గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత పులి సంకీర్త్ గౌడ్ మరియు అతని స్నేహితుడు దిలీప్ (జగిత్యాల) అనే ఇద్దరు యువకులు వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తకణాలు అందించినారు. ఈ సందర్భంగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు వీరిని పలువురు అభినందించారు.

## వండే లీగ్ లో ఆర్య హరినాథ్ విజృంభన

### జట్టు విజయంలో యువ స్పిన్నర్ మాయాజాలం

### రెండు మ్యాచ్లో మొత్తం 8వికెట్లు తీసిన ఆర్య హరినాథ్




కుత్బుల్లాపూర్,హైదరాబాద్హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న సీ-డివిజన్ లీగ్ పోరులో ఆడమ్స్ లెవెన్ టీం అజాద్ టీం పై భారీ విజయం సాధించింది. మంగళవారం (ఆర్ సీఆర్ ) క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆడమ్స్ లెవెన్ 40 ఓవర్లలో 189/10 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో అజాద్ టీం యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ (4/25 )బౌలింగ్ లో హ్యాట్రిక్ వికెట్స్ తో రాణించడంతో అజాద్ టీం 39 ఓవర్ల లో 112 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఇక బుధవారం మార్క్ క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లోఅభినవ్ కోల్ట్స్ టీం ఆడమ్స్ లెవెన్ టీం పై 5పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అభినవ్ కోల్ట్స్ టీం 45ఓవర్లలో 149/10 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ (4/15 )బౌలింగ్ దాటికి ఆడమ్స్ లెవెన్ జట్టు 40 ఓవర్ల లో 144 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన ఆర్య హరినాథ్ ను లీగ్,టీం సభ్యులు అభినందించారు..బౌలింగ్ తో అద్దరగొట్టిన యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ కు మంచి భవిష్యత్తు ఉందని పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు..

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్ మండల కేంద్రంలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎలక్షన్ ప్రబారి మట్ట దుర్గ ప్రసాద్ రెడ్డి,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు,ఎలక్షన్ ప్రబారి కో కన్వీనర్ మందపల్లి పాపారావు సమక్షంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ,జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ,వార్డ్ మెంబర్లుగా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్,మందపల్లి పాపారావు,దొంత రాధాకృష్ణ, కాలసాని పరుశురాం,మరిదు పరశురాముడు,వజ్రాల మల్లాచారి,బంధం నాగేశ్వరరావు, దోరగాని కృష్ణ,బంధం వెంకటేశ్వర్లు, వేల్పుల కృష్ణ, మరిదు రామారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి,తాళ్లూరి సురేష్, మందపల్లి పాపారావు,దొంత రాధాకృష్ణ,కాలసాని పరుశురాం మరిదు పరశురాముడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కన్న తల్లిని కొట్టి చంపిన కసాయి కుమారుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మద్యానికి డబ్బులు ఇవ్వకపోవడంతో, 9 నెలలు మోసిన కన్నతల్లిని చంపిన కసాయి కుమారుడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పరిధిలోని ఆరుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన శ్రీకాంత్ 32 సంవత్సరాలు, తాగుడుకు బానిస అయ్యాడు. ఇదే క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని, తన తల్లి ఐలమ్మను వేధించాడు. డబ్బులు లేవు బిడ్డ అని చెప్పడంతో, కోపంతో శ్రీకాంత్ సుత్తితో గోరంగా కొట్టాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వెంటనే వచ్చి ఐలమ్మను ఇబ్రహీంపట్నం లిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ స్పందించకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం నగరంలోని కామినేని హాస్పిటల్ లో తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం

గంగారం అక్టోబర్ 04 ( మన సాక్షి గొంతుక)స్థానిక గంగారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని గంగారం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు సువర్ణపాక నరేందర్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు యాప సీతయ్య గారు హాజరై మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కొత్తగూడ మండలంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు ప్రజలందరూ నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీని కి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ యొక్క సంక్షేమ ఫలాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా అట్టడుగు వర్గాలకు అందిస్తున్నటువంటి ఘనత నరేంద్ర మోడీ గారి సర్కారుదే అని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బీ శివ రామ్ నాయక్, మాజీ అధ్యకుడు జనగాం వెంకన్న సీనియర్ నేత పూజారి రవి, ఈక నరేష్, మండల ప్రధాన కార్యదర్శులు పెనక తిరుపతి రావు, మండల నాయకులు మోకాళ్ళ సమ్మయ్య, బెజ్జారీ విజయ్ తదితరులు పాల్గొన్నారు



## దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న వెదిరె వెంకట రమణ రెడ్డిమాధగోని జంగయ్య గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలోని వెంకటేశ్వరనగర్,ఎన్టీఆర్ నగర్ వెంకటరమణ నగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించినదుర్గమాతమండపంలోదుర్గమాతకు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన యాత్రలోపాల్గొన్నకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడువెధిరెవెంకటరమణరెడ్డికాంగ్రెస్పార్టీసీనియర్,నాయకుడుమాధ గనిజంగయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యుడు రావుల జంగయ్య దండుదన్ పాల్ రెడ్డి, కొండూరిశ్రీనివాస్,చెరుకు జస్వంత్ గౌడ్, మార యాదయ్య నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు లు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సభ



వెంకటాపురం అక్టోబర్ (4) మన స్సాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ బోరా శివ నాగ ప్రసాద్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మరియు కార్యకర్తలు పార్టీ అభిమానులు సొసైటీ ఫంక్షన్ హాల్ లో అందరూ సభకి విచ్చేసి మన ముఖ్య అతిథులు తెల్ల వెంకట్రావు గారు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు, ముఖ్య అతిథులుగా విచ్చేసి. అలాగే మండల కాంగ్రెస్ నాయకులు డిసిసి సొసైటీ చైర్మన్ చిడెం మోహనరావు రావు గారు వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మరియు చిడెం శివ మన్యం సునీల్ విచ్చేసి పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో రానున్న ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ అభ్యర్థులను నిర్ణయించాలని పార్టీ దిశా నిర్దేశం చేశారు. అలాగే పోటీ చేయాలనుకునే ఆశావాహులకు వారికి ఫారాలు ఇచ్చి వారి వ్యక్తిగత వివరాలు నింపి పార్టీకి అందించవలసిందిగా కోరారు. పార్టీ వారి వివరాలను పునర్ చర్చించి పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి కార్యకర్తల వాళ్ళ మద్దతును అందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గ్రామంలో వాడవాడలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి వారికి అవగాహన కల్పించాలని వారు ఇచ్చిన పథకాలు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు రైతు భరోసా ఉచిత కరెంటు ప్రజలకు అందించిన పథకాలను మరిన్ని ప్రతి పల్లెకు చేసే విధంగా మన వారిని మన వారిని ఎంచుకోవడం వల్ల మనకు ఇంకా అభివృద్ధి చెంతకు చేరే విధంగా కృషి చేయాలని పార్టీ ముఖ్య నాయకులు విచ్చేసిన అభ్యర్థులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# పేద ముస్లింలు పింఛన్ పథకాన్ని వినియోగించుకోవాలి





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పేద ముస్లింలు పింఛన్ పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ మరియు సియాసాత్ ఉర్దూ న్యూస్ పేపర్ ఎడిటర్ అమీర్ ఆలీ ఖాన్ అన్నారు.వారి సియాసాత్ హబ్ మైనారిటీ ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం ద్వారా పేద ముస్లిం మహిళలకు శాశ్వత పింఛన్ వచ్చే విధంగా ఒక పథకం తయారుచేసి మొదటిసారిగా తెలంగాణ లో జనగామ జిల్లా నుండి ప్రారంభిచారు.అడ్వకేట్ అండ్ ముస్లిం మైనారిటీ జనగాం జిల్లా ప్రెసిడెంట్,కాంగ్రెస్ మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యం.డి జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గుండ్లగడ్డ,గిర్నిగడ్డ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.పేద ముస్లిం మహిళ నెలకు రూ.100 జమతో ప్రతి నెలకు ఒకరికి రూ.750 నుండి 1000 రూపాయల వరకు పెన్షన్ గా ఇవ్వడం జరుగుతుందన్నారుతదుపరి ఏక్ మినార్ మక్కా మసీదులో ప్రార్థనలు చేసి జనగామకు చెందిన ఇమామ్ మరియు మోజోన్ల,ముస్లిమ్ మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి చేదోడువాదోడుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.అమీర్ ఆలీ ఖాన్ మాట్లాడుతూ జనగాంలో పేద ముస్లిం మైనారిటీలకు ఎదైనా సహాయం కావాలంటే జమాల్ షరీఫ్ అడ్వకేట్ ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలొ మౌలానా షకీరా హుస్సేన్,మౌలానా అబ్దుల్ రెహ్మాన్,మౌలానా ఫసి ఉల్ ఇస్లాం,మాజీ కౌన్సిలర్ సమద్,సిరాజ్,మసి ఉర్ రెహ్మాన్,తహసీన్ ,ఆథర్,అనీస్ సిద్ధికి,రఫ్ మతీన్ అడ్వకేట్, అబ్దుల్ మన్నాన రాజీ,నయీం,గాలిబ్ మొహియుద్దీన్,ఆరిఫ్, మౌలానా ఆన్సర్,నూర్ఉద్దీన్, మౌలానా అమన్ ఉల్ల తో పాటు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.



## చట్ట పరమైన సవరణలు చేసి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/రఘునాథపల్లి: రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడంతో స్థానిక పోరులో ముందజంలో ఉందామనుకున్నా ఎస్సీలకు సర్పంచ్,వార్డ్ మెంబర్ ఆశావాహులకు రిజర్వేషన్ లు షాక్ కి గురిచేశాయి.2001 జనాభా లెక్కల ప్రకారం 480 ఓట్లు ఎస్సీ కులస్తులు ఉండగా ఇందులోని 400 ఓట్లు కొందరి తప్పిదం వల్ల బీసీ కులంలో చూపించడంతో కోడూరు గ్రామ ఎస్సీలకు దాదాపు 40 సంవత్సరాలుగా రిజర్వేషన్ కలిసి రావడంలేదు.ఇందుకు గాను కోడూరు గ్రామ ప్రజలు పార్టీ లకు,కులాలకు అతీతంగా ఎమ్మార్వో ,ఎంపీడీవో అధికారులను కలిసి చట్ట పరమైన సవరణలు చేసి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ మల్లేశం,గ్రామ పెద్దలు శాగంటి సోమయ్య,బండ దేవదానం ,శాగంటి పెద్ద సోమయ్య,కట్కూరియాదగిరి ,జీడి సోమయ్య,బండ కృష్ణ , శాగంటి అంజయ్య,శాగంటి సోమయ్య,చింత ఏలియా,గుండె స్వామి,బండ సోమయ్య,జోగు గట్టయ్య, పూజారి మదన్మోహన్,భాస్కర్,సానిక చంద్రయ్య,యాకమ్మ,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం 06-10-2025 న సాయంత్రం చింతకాని మెయిన్ సెంటర్ నందు జరగబోయే బహిరంగ సభలో చింతకాని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మరియు వారి అనుచరులు చేరనున్నారు.సభ స్థలాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ నాయకత్వం.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా ఆత్మ కమిటీ అడ్వైజర్ మరియు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,పెంట్యాల పుల్లయ్య, చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్ దేశబోయిన వెంకటేశ్వర్లు,గుర్రం రమేష్, తదితరులు పరిశీలించారు.



## జనగామ లో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:శరన్నవరాత్రులు భక్తుల పూజలందుకున్న దుర్గామాతను బతుకమ్మ కుంట శ్రీ విజయదుర్గమ్మ ఆలయ అర్చకులు,కమిటి సభ్యులు,భవానీ మాలదారులు ట్రాక్టర్ పై అలంకరించి అమ్మవారిని ఊరేగింపుతో పవిత్ర గోదావరి నీరు చిటకోడూరు డ్యాములో నిమజ్జనం చేశారు.జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట మీదుగా చౌరస్తా,నెహ్రూపార్క్,పాత బీట్ బజార్,రైల్వే స్టేషన్, గీతానగర్,వడ్లకొండ బై పాస్ మీదుగా శ్రీ విజయ దుర్గామాత అమ్మవారిని ఆలయ అర్చకులు ఆరాధ్య, దేవాలయ చైర్మన్ పిట్టల సత్యం ఆధ్వర్యంలో భవానీ మాలదారులు భక్తులు భారీ ఊరేగింపులు నిర్వహించారు.ఉదయం నుండి మొదలైన ఊరేగింపు లో ఎండను సైతం లెక్క చేయకుండా భవానీ మాలదారులు అమ్మవారి డీజే పాటలతో కోలాటాలు ఆడుతుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారిని శోభాయాత్రకు శోభను తెచ్చారు.అమ్మవారి డిజే పాటలకు నృత్యాలు, దాండియా కోలాటాలు ఆడడం దారిపోడవునా చూపరులను ఆకర్శించింది.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరి కాయాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం చిటకోడూరు డ్యాములో గోదావరి నీళ్లలో సాయంత్రం నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో భవానీ మాలదారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## గంజాయి పట్టివేత ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని గున్ గల్ గ్రామంలో పోలీసులు పహారా నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన బ్యాక్ ప్యాక్స్ తో సంచరిస్తున్న ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని, తనిఖీ చేయగా 8 కిలోల 400 గ్రాములు గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. యాచారం ఎస్ఐ మధు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిస్సా రాష్ట్రాం మల్కామ్ గిరి జిల్లాకు చెందిన బాలరాం కోబాసి 21 సంవత్సరాలు, ఉంగ పడాయామి 21 సంవత్సరాలు, ఇద్దరు యువకులను విచారించగా, తమ గ్రామ అటవీ ప్రాంతంలో గంజాయిని పండించి, దాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా హైదరాబాదుకు చెందిన నీరజ్ కుమార్ యాదవ్ కు 80వేలకు, 8 కిలోల 400 గ్రాముల విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని అతనికి ఇచ్చేందుకు వెళు తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 8 కిలోల 400 గ్రాముల గంజాయి, రెండు బ్యాగులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఎండిపిఎస్ చట్టం 1985 ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు